# ఎదురు చూసిన క్షణం

సి. పుల్లారావ్



ఇందిర ఎదురయేసరికి ప్రసాద్ మనస్సు కలుక్కుమంది. అంత ఎదురుగా ఇంత దగ్గరలో ఇందిరను చూచి చాన్నాళ్ళయింది. గులాబీ రంగు చీర అతుకున్నుని జాకెట్ పసిడి రంగుతో మెరిసే ముఖ బింబం— ఆకుల మధ్యను నవ్వే గులాబీలా ఉంటుంది ఇందిర.

ముఖంలో నవ్వు తెచ్చుకుంటూ 'కులాసా? క్లాసెస్ ఎలా సాగుతున్నై.' అన్నాడు.

'కులాసానే గాని ఈ మధ్య కొత్తగా కన్పించటం మానేశారే' అంది ఇందిర.

'కొంచం పనుండి ఊరెళ్ళి రావాల్సి వచ్చింది—నాన్నగారు ఇంటి దగ్గర కులాసానే గదా, రేపు సాయంత్రం ఇంటికి వస్తాను'— అంటూనే 'మీ స్నేహితురాళ్ళు ఎదురు చూస్తున్నారు—వెళ్తున్నాను రేపు సాయంత్రం మంచి వార్త నొకటి విన్పిస్తాను.' అస్పష్టంగా అంటూ ప్రసాద్ ముందుకు వెళ్ళిపోయాడు.

ఇందిర మనస్సు భారమై చేతనత్వం తప్పినట్లుయింది. ప్రసాద్ తననుంచి చాలా దూరం పోయేవరకు కనుమరుగయేవరకు అలాగే చూస్తూ నిలబడింది.

స్నేహితురాళ్ళిద్దరూ ఇందిరకు చెరొక ప్రక్కా చేరారు. శ్యామల అంది 'ఎవరే అతను బాగున్నాడు ఫ్రెండా. బంధువా లేక.' కళ్ళు త్రిప్పుతూ.

ఇందిర మాట్లాడలేదు. అది అలుసుగా తీసుకొని నళిని చేతులు త్రిప్పుతూ 'పూర్వాశ్రమంలో ప్రేమికుడు. అయినా మనకెందుకు లేవన్ని' అని శ్యామలను గద్దించినట్లు మాట్లాడి 'అవునా ఇందిరా' అంది.

ఇందిర తేరుకొని అలుసిస్తే పలుచనై పోతావని గ్రహించి 'అలవాటులేనై కనుక మీకు ఒక యువతీ యువకుల జంట మాట్లాడుకుంటే అవే అర్థాలు తీస్తుంటారు. మీలాగా నా కెవరూ అటువంటి వాళ్ళు లేరు. అయిన, మా బంధువు అబ్బాయి' అంది ఈసడింపుగా గట్టిగా.

'ఐ సీ' అంది నళిని చిన్ని కళ్ళను పెద్దవి చేస్తూ.

ఇందిర మరింత కోపంగా 'ఏమిటి ఐ సీ ఏ తలకాయ. పెళ్ళయిన పిల్లల తండ్రి కూడా అతను.' అపద్ధర్మంగా అబద్ధం ఆడేసింది.

వాళ్ళేమీ మాట్లాడలేదు. ఇందిర తనన్న మాటకు కలవరపడింది. ఆ మాటలు ఎంతో తీవ్రంగా ఉన్నవి. నోరు జారి అబద్ధమాడింది కాని ప్రసాదుకు తన ముందే పెళ్ళయితే విల విల్లాడిపోనా—అని బాధపడింది.

* * *

ప్రసాద్ బి. కాం ఫైనలియరు చది

ప్రసాదు అదే కాలేజీలో ఇందిర పి.యు.సి.లో చేరింది.

ఒకనాటి సాయంత్రం కాలేజీ వదలిన తర్వాత టెన్నిస్ గ్రౌండునుంచి స్నేహితుడు రామంతో కలిసి వస్తుంటే తొలిసారిగా ప్రసాద్ ఇందిరను చూడటం జరిగింది. సాయం సంధ్యా కాంతులు ఆమె చెక్కిలిపై పడి సిగ్గుతో జారిపోతుంటే అరవిచ్చిన కుసుమంలా అందంగా లావణ్యంగా ఉన్న ఇందిర రిక్రియేషన్ హాలు నుంచి వస్తున్న తోటి స్నేహితురాళ్ళకోసం పిరెండలో నిలబడి తన నీడను చూస్తూ ఒక్కసారి తన చుట్టూ తను తిరిగింది. పొడగాటి వాల్జడ వెనుక నుంచి వచ్చి వక్షోజాలను చుట్టి ముందుకు వచ్చి పడింది.

అదే సమయంలో ప్రసాద్ దూరం నుంచి చూడటం జరిగింది. అతని కన్నులు అందంగా అమాయకంగా తన నీడను తనే చూచుకుంటున్న ఇందిరను చూసి పరవశ్యం చెందినవి. ఆమె నలాగే చూస్తూ నిలబడ్డ చోటుకు నడచి రాసాగాడు. రామం కళ్ళు చిట్లించి ప్రసాద్ ముఖం వంక చూస్తూ 'వాళ్ళ పియుసి వాళ్ళ గురూ' అన్నాడు.

ప్రసాద్ కొద్దిసేపు మౌనంగా ఉండి 'ఆ అమ్మాయి కూడానా అన్నాడు వ్రేలితో చూపిస్తూ.'

రామం విపులంగా చెప్పాడు.'ఆ అమ్మాయి ఇందిర నామధేయురాలని, ఈ ఊళ్లో ప్రఖ్యాతి వహించిన ప్లీడరు రాజారావుగారి కుమార్తె అని. పియుసిలో ఈ ఏడే చేరిందని.

ప్రసాద్‌కు ఒక్కసారిగా గతం గుర్తుకు వచ్చి మహా ఆనందం కలిగింది. ఇందిర తనకు బంధువు. తను స్కూలుఫైనలు చదివేటప్పుడు తన పెదతండ్రి కూతురు పెండ్లికి వెళ్లినప్పుడు ఆ అమ్మాయిని చూడటం జరిగింది. వచ్చిన బంధువులందరి కంటె ప్లీడరు—డబ్బు హోదా ఉన్నవాడు అని రాజారావుగారికి ఎక్కడలేని గౌరవం చూపించారు. అప్పుడే ఇందిర పరిచయం. స్కూల్లో చదువుతుంది. చాలా తెలివిగలమ్మాయినీ చాలా అందంగా ముచ్చటగా ఉందనీ పెళ్లి కొచ్చిన ఆడాళ్ళంతా చెవులు కొరుక్కున్నారు.

ఈ విషయం రామానికి చెప్పాలంటే మనస్కరించలేదు ప్రసాద్‌కు. ఇందిర వంక చూస్తూ రామంతో వెళ్లిపోయాడు. క్షణ కాలం ఇందిర కూడా మనస్సులో ప్రశ్న వేసుకొని ప్రసాద్ వంక చూసింది. నాలుగు కళ్ళూ కలుసుకున్నవి కొద్దిక్షణాలు.

కొన్ని రోజులకు ఇరువురూ 'లేబరేటరీ'లో కలుసుకోవటం జరిగింది. ప్రసాద్ నవ్వుతూ 'మీరు నాకు జ్ఞాపకం ఉన్నారు. మీ పేరు ఇందిర కదూ మా పెద్దనాన్న గారింట్లో పెళ్లికి మీరూ వచ్చారు అనాడు. కొద్దిసేపు మనం తోటలో పిల్లలతో కలసి తిరిగాం! జ్ఞాపకం ఉందా' అన్నాడు.

ఇందిర సిగ్గుతో మందహాస వదనంతో చూపులు త్రిప్పుకొని 'అవును జ్ఞాపకం వస్తుంది. ఒకసారి మీరు మీ స్నేహితుడు టెన్నిస్ రాకెట్ పట్టుకొని వెళ్తుంటే చూశాను. ఎక్కడ చూశానా అని మనస్సునంతా మథించి గుర్తుకు తెచ్చుకున్నాను' అంది.

ప్రసాదుకు సంతోషాంతరంగంతో ఇంకా ఏం మాట్లాడాలో తెలియలేదు. సిగ్గుతో ఆమె పెదాలు అదరటం క్షణాని కొకసారి తన కన్నుల్లోకి చూడటం తల వాల్చుకోటం చూచి ప్రసాద్‌కు ముచ్చట వేసింది.

స్నేహితురాండ్రంతా గదిలో జొరబడటం చూచిన ఇందిర 'రేపు సాయంత్రం మా ఇంటికి రండి నాన్నగారికి పరిచయం చేస్తాను. ప్రసాద్ టాకీస్ వెనుక వైపు చూస్తే కొత్తడాబా కన్పిస్తుంది. ఎవరి నడిగినా మా నాన్నగారి పేరు చెప్తారు,' అంది. నవ్వుతూ తలూపాడు. 'వస్తారు కదూ' అంటూ వెళ్లిపోయింది.

వారిద్దరి పరిచయం అలా మొదలయింది. ఇందిర ప్రసాద్‌ను తండ్రికి పరిచయం చేసింది. చెల్లెండ్రనూ తమ్ముళ్ళనూ చూపించింది గర్వంగా.

ప్రాయంలో ఉన్నవారి మనస్సులు చేరువయితే ఒకరి నొకరు ఏ రోజు చూడలేక పోయినా మనస్సులో తీవ్ర అసంతృప్తికి లోనవుతారు. వారిద్దరూ ఎవరి మనస్సులోని ప్రేమభావాన్ని వారిలోనే ఉంచుకోవటం జరిగింది.

ఒకనాటి సాయంకాలం ఇందిర వేల చూపులు చూస్తూ 'ఒక మాట చెప్తాను. మీరు సరిగా అర్థం చేసుకుంటారంటే' అంది.

ప్రసాద్ సాధారణంగా 'చెప్పండి' అన్నాడు.

'మీరు నన్ను కాలేజీలో ఎక్కువగా పలుకరిస్తుంటే మా స్నేహితురాండ్రంతా ఏవేవో ప్రశ్నలు గుచ్చి గుచ్చి అడుగుతూంటారు. సమాధానం చెప్పలేక నాకు మహా— సిగ్గేస్తుంది. అందుకని' ... సందేహం సంకోచం మిళితంచేసి అంది ప్రసాద్ వంక చూస్తూ.

ప్రసాద్ పెదాలమాటున నవ్వు నుంచి 'కావలసిన వాళ్లం కాబట్టి ఏమైనా మాట్లాడుకోవచ్చు. అందులో తప్పేమిటి? అయినా వాళ్ళు నిస్నేం అడుగుతున్నారు' కొంటెగా ఆమె మనస్సులోని భావాలను చెప్పించాలని అన్నాడు.

'ఏదో లెండి పోనీయండి. చదువెలా సాగుతుందో చెప్పండి' అంది మాట మారుస్తూ చేతి వ్రేలినున్న ఉంగరాన్ని త్రిప్పుతూ.

'మనిద్దరికీ ఏదో అనుబంధం ఉందని వాళ్ల అభిప్రాయం. మనలో ఎటువంటి ప్రేమానుబంధం ఉందో వాళ్ళు పసికట్టారు' అన్నాడు ఇందిర కళ్ళలోకి చూస్తూ.

ఇందిరకు సిగ్గుతో ఒళ్లంతా పులకించిపోయింది. వెన్నెల సోకిన కలువలా చిరుగాలికి ఊగిన పూవులా వసంతవాయువు రాకవిని చిగురించిన తీవెలా నవ్వు ముఖంలో ప్రసన్నత నింపుకుని ప్రసాద్ వంక సూటిగా చూసింది.

క్షణ కాలం పరవశంతో పరస్పరం ముఖావలోకనంలో మునిగిపోయా రిద్దరూ.

పరీక్షలనంతరం ఇంటికి వెళ్ళబోతూ 'మా ఇంటికి వెళ్తున్నాను. శలవులయేలోగా ఇంటివద్దనుంచి నీకో మంచి శుభవార్త పంపిస్తాను' అన్నాడు ప్రసాద్.

'ఏమిటా శుభ వార్త' కుతూహలంగా అడిగింది ఇందిర.

'ఇప్పుడే చెప్తే అందులో రసపట్టుండదు. ఎదురు చూడు ఆ క్షణం కోసం. తర్వాత తెలుస్తుంది. అందుకోసం ఇప్పటి మంచే సిద్ధపడు.' అన్నాడు ఊరేంపుగా.

అంతలో రాజారావు రావటంతో ఇందిర ఆతృత త్రుంచివేయబడింది. రాజారావుకు చెప్పి ఇంటికి వెళ్లిపోయాడు ప్రసాద్.

ప్రసాద్ స్వగ్రామం వెళ్లి తల్లిదండ్రు

అని తన అభిప్రాయం చెప్పాను. 'ఇందిర తనపై మనసున్నదని రాజారావుగారింటికి వెళ్ళి సంప్రదించమని.'

ప్రసాద్ తండ్రి ముందు ఒప్పుకోలేదు. 'మగపిల్లవాడి తండ్రి ఆడపిల్లల ఇండ్లకెళ్ళి పిల్ల నిమ్మని అడిగే రోజులు కావని వాళ్ళంతట వాళ్ళనే రానివ్వమని' అన్నాడు.

ప్రసాద్ కోపంతో మండిపడ్డాడు అవన్నీ పాత సాంప్రదాయాలని.

తల్లి అనుమానం వెలిబుచ్చింది 'ఆడపిల్లనిచ్చేటప్పుడు కలిగినవాళ్ళకు, తెచ్చుకొనేప్పుడు సాధారణంగా గుణం కలవారింటి పిల్లను తీసుకురావాలని పెద్ద లంటుంటారు. వాళ్ళు అంగీకరిస్తారని నాకు నమ్మకం కుదరటంలేదు' అంది.

'అవన్నీ స్వార్థపరులు సృష్టించిన మాటలని' త్రోసేశాడు.

పెళ్ళిసంగతి మాట్లాడటానికి వెళ్ళిన వాళ్ళు విచారవదనాలతో తిరిగొచ్చారు. రాజారావు ఖండితంగా చెప్పాడట. ఇందిరను మెడిసిన్ చదివించాలని ఉందని, చదువు పూర్తయేవరకు పెళ్ళి ప్రసక్తే లేదని...

ప్రసాద్ ఆశ భగ్నమైపోయింది. అయినా మనస్సును గట్టిపరచుకోగలిగినవాడు అతను. పొరపాటయిందనిమాత్రం అనుకొని అంతవాలు తప్పినవి అని విచారించాడు.

పరీక్షలు తెలిసినవి. ప్రసాదు ఇందిర క్లాసులు తెచ్చుకున్నారు. సర్టిఫికెట్ తీసుకోటానికి కాలేజీకి వెళ్తే అల్లంత దూరాన్నించి ఇందిర ప్రసన్నవదనంతోవచ్చి కంగ్రాచ్యులేషన్సు చెప్పింది ప్రసాదుకు.

మొఖం తప్పించాలని ప్రయత్నించినా విఫలుడయ్యాడు 'క్లాసొచ్చిందికదా మెడిసిన్ కు అప్లై చేస్తారా' అన్నాడు కసిగా.

మా నాన్నగారు అదే ప్రయత్నంలో ఉన్నారు!

'అంటే మీ ఇష్టంలేదా' గంభీరంగా అడిగాడు.

'అంత పెద్దచదువుకు నేనర్హురాలను కానేమో అని భయం. నిజం చెప్పాలంటే నాకు ఇష్టంకూడా లేదు' అంది అమాయకంగా ఇందిర.

ఇందిరకు పెళ్ళి సంబంధం పంపిస్తే తిరస్కరించిన విషయం తెలియదేమో అనిపించింది ప్రసాదుకు.

'నీతో ఒక చిన్నవిషయం గురించి అడగాలి' అవకాశం ఎప్పుడు కలిగిస్తారు. ఇందిరను సమీపిస్తున్న ఆడవాళ్ళందరిలో అడగటం అతనికి ఇష్టమనిపించలేదు.

'ఇప్పుడే అడగండి' అంది ఆసక్తిగా ముఖం ఉంచి.

'తర్వాత చెప్తాను. ఇంతమంది ఆడవాళ్ళ మధ్య అడగవలసినది కాదు.' అన్నాడు సంకోచిస్తూ.

'నాకేం ఫరవాలేదు... చెప్పండి. ఇప్పుడు కాకపోతే మరొకసారెప్పుడూ మీ మాట వినను' అంది కొద్ది కోపం ప్రదర్శిస్తూ. అలా అయినా వెంటనే చెప్పేస్తాడని దుగ్ధతో.


ప్రసాద్ కు కోపం తారస్థాయి నందుకుంది. 'ఆ తండ్రి బిడ్డకాదూ' అనుకొని 'సరే అలాగే చెప్తను.' అంటూ వెళ్ళిపోయాడు కందిపోయిన ముఖంతో.

ఇందిరకు ఆలోచనలు పొగలాగా ముసురుకున్నవి. ఎంత ఆలోచించినా ప్రసాదు ధోరణి ఆమెకు అర్థం కాలేదు. తనేం చేసానని రుస రుసలాడుతూ వెళ్ళిపోయాడు. ఇంటికి రమ్మని చెప్పటం మరచిపోయింది.

భోజనాల సమయంలో తండ్రితో ప్రసాదుతో జరిగిన సంభాషణ అంతా చెప్పి నిర్వేదన నణచుకుంటూ 'ఎందుకో అలా ఉన్నాడు నాన్నా నా కర్థం కావటంలేదు' అంది ఇందిర.


అంతా విని 'ఏమీ లేదు' అన్నాడు ముక్తసరిగా.

రాజారావుకు ఇందిరను మెడిసిన్ చదివించాలని గాఢమైన పట్టుదల ఉంది. ఇందిర అందుకు సమర్థురాలని అతని నమ్మకం. ఇందిరకు ప్రసాదుతో పరిచయం మొట్టమొదట విముఖత చూపించినా అతని తెలివితేటలు బుద్ధిమంతతనం తెలుసుకున్న తర్వాత ఏమీ అడ్డుపెట్టలేదు. ఇందిర తన మాట దాటిపోలేదని విశ్వాసం ఉంది అతనికి. కాని పెళ్ళి విషయం వచ్చేసరికి రాజారావుకు ఆశ్చర్యం అంతకుమించిన కోపం వచ్చాయి, ప్రసాదు ఇంత సన్నాహంలో ఇంతకుమునుపు మంచే ఉన్నాడని తెలిసి. ఆ సమయంలో



పండిట్
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
దేహపుష్టికి ఆరోగ్యానికి
ఆయుర్వేదాశ్రమం
ప్రై. లిమిటెడ్
మదరాసు-17.

వాయిదాల చెల్లింపు పద్ధతిన
ట్రాన్సిస్టర్లు
రు. 255 విలువగల
'ఎవ్‌కార్డ్' 3 బ్యాండ్
ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను నెలకు
రు. 25/- చెల్లించే పద్ధతిన తెప్పించుకోండి.



JAPAN AGENCIES (AP 77)
Post Box 1194, Delhi 6

రెండు రత్నాలు
Licenced under M. & T. P.
Act — Rule (83)
వీర్యస్తంభనము-Tonic Pills&Oil
కడుపులోకి పైకి వాడటానికి (1) కోర్సు 20 రోజులకు రూ. 32లు - స్పెషల్ రకం రూ. 47
పైకం M.O పంపాలి—వి. పి. లేదు.
డా. రత్నం సన్స్, (Estd 1904)
మలకపేట బిల్డింగ్స్,
New అజంపూరా మార్కెట్ వద్ద,
హైదరాబాద్—36 ఆం. ప్ర.

3 నెలలు ఉచిత బహుమతి
స్త్రీలకు అందాన్నిచ్చే కాశ్మీర్ ఆర్ట్ చీరెలు:సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను రంగులలోను యీ ఋతువుకు తగినట్లు మావద్ద గలవు పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 సిల్క్ చీరె రు. 11లు; 2కి రు. 20లు; 3 కి రు. 28లు; 4కి రు. 36/- రెండు లేక అంతకు పైచీరెలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం మీ ఆర్డరును పోస్టు పార్సిల్ ద్వారా పంపెదము.



ARVIND AGENCIES (APW-22)
P. B. 1408 Delhi-6.


# ఎదురుచూసిన క్షణం

ఇందిర ఇంటివద్ద లేదు. ఊళ్లోనే ఉన్న బంధువు లింటికి పిల్లలతో కలసి వెళ్లింది. భారతదేశంలో వయస్సు దగ్గర పడేసరికి యువతీ యువకులు పరిచయాలు ప్రేమలుగా పెంచుకొనటం చేస్తున్నారని అందుకని వారిలో సూక్ష్మబుద్ధి కార్యదీక్ష ఏకాగ్రతలకు భంగం కల్గి పురోభివృద్ధిని సాధించలేకపోతున్నారని తీర్మానించుకొన్నాడు. ఇందిరకు ఆ విషయం చెప్పటం కూడా మంచిదికాదని చెప్పనూలేదు.

ఇందిరకు మెడిసిన్ గుంటూరులో సీటు రావటం చేరటం కూడా జరిగింది. ప్రసాదు పై చదువు చదివే స్థోమత లేక ఉద్యోగపు వేటలో దిగి యాదృచ్ఛికంగా గుంటూరు లోనే ఉద్యోగం రావటం జరిగిపోయింది.

తరచుగా ప్రసాదు ఇందిర ఎదురుపడు తుండేవారు. విచ్చిన కమలంలాంటి మోముతో ఇందిర మాట్లాడించబోతే ప్రసాదు అతి సాధారణంగానో ముభావంగానో ఉండేవాడు. ఒక్కోసారి అతనొక పేవుమెంట్ మీద వస్తుంటే ఎదురుగా మరొక 'ఫుట్‌పాత్' పైన వస్తూ గోధూళివేళ మెరిసే శుక్ర నక్షత్రంగా ఇందిర కన్పించి నవ్వుతూ వెళ్లి పోవటం తటస్థించేది.

ప్రసాదు మనస్సు గతం గుర్తుకు వచ్చి బాధపడేది. కాని మనస్సులో తిష్టవేసిన అనుబంధ ఛాయలు మాసిపోలేదు కనుకనే ఇందిర క్షేమ సమాచారాలు తెలుసుకోవటం అలవాటయింది.

రాజారావు ఇందిర చదువుకోసం ఆమె భద్రతకోసం ప్రత్యేకంగా ఒక ఇంటిని కూర్చి బంధు హితాలను నియోగించాడు గుంటూరు లోనే. ప్రసాదుతో పరిచయం తగ్గించు కోమని ఎన్నిసార్లు హెచ్చరించినా సున్నితంగా తిరస్కరించింది తండ్రి మాటను.

* * *

ఇందిర ఇంటికి వెళ్లిందేగాని మనసేమీ బాగుండలేదు. ప్రసాదును గురించే ఆలో చించసాగింది. అతను కన్పించినపుడెల్లా ఆమె మనస్సు తెలియని కేరింతలు వేస్తుంది. ఆనాడు తండ్రి ప్రసాదు వాళ్ళ సంబంధం తిరస్కరించటం గురించి వంట మనిషి చెప్పే తెలిసి ఏడ్చింది గదిలో కూర్చుని. కనీసం తనకు తల్లైనా ఉంటే తన మనస్సు విప్పి చెప్పుకోటం జరిగేది. గ్రహించ గల్గేది. తల్లి చనిపోయి చాలా సంవత్సరాలు అయింది. ఇప్పు డెవరితో చెప్పుకోవాలి. తను డాక్టరు అయితే ఏం ఒరుగుతుంది నాన్నకు. మెడిసిన్ చదవాలని తనకు ఆశలేదు. చివరి వరకూ తను చదవలేదేమో. పూర్వం ఉన్న ఆత్మ నిగ్రహ శక్తి దీక్ష ఈనాడు లోపించినవి. మనస్సంతా ప్రసాద్ నిండి ఉన్నాడు. అత నితో జరిగిన సంభాషణా సరళే తిరుగుతుంది మెదడులో.

ఎన్నోసార్లు ప్రసాదు కన్పించినపుడు బలవంతంగా అతని చేతిని పట్టుకొని ఈడ్చుకుపోయి దీనంగా చెప్పాలనిపించేది 'ప్రసాద్ నన్ను క్షమించు. మా నాన్న ఆశకు నేను బలైపోతున్నాను. నాకీ మెడిసిన్ డిగ్రీ వద్దు. నీ కోసం ఈ చదువు ఈ పిత్రార్జితమైన ఆస్తి హోదాలు మిథ్యా గౌరవాలు అన్నీ వదిలేసి నీతో వచ్చేస్తా. ఎక్కడికైనా వెళ్లి పెళ్లి చేసుకుందాం' అని.

ఒక్కోసారి మరోలా భావించేది. 'స్త్రీ పుట్టుక పుట్టిన నేను నా ప్రేమను ఎలా చెప్పాలి ప్రసాదుకు. అతనే చొరవ తీసుకో వాలి గాని. గడచిన దానివలన కినిసి అభిమా నంతో చెప్పటం లేదేమో. చాలాసార్లు ఒంటరిగా కలుసుకోవటం జరిగింది కదా.

తనతో మాట్లాడేప్పుడు నిర్జీవమైన కృశించిన నవ్వు నవ్వటం నేర్చాడు. ఇందిర పిచ్చిపిచ్చిగా ఆలోచిస్తుంది. ప్రసాద్ సాన్ని హిత్యం కరువయితే బ్రతుకంతా ఏకాగ్రత లోపించి ఎడతెగని ఆలోచనలతో సాగించా లేమో ఆ రాత్రి భోజనం చేయలేదు ఇందిర. తనగదిలో పడుకొని లైటార్పి చీకటిలో కన్నీళ్లతో గడిపింది.

మరురోజు ప్రభాతంకోసం సాయంసంధ్య కోసరం ప్రసాద్ రాకకోసరం తనువూ మనస్సు ఎదురుతెన్నులు చూడసాగింది ఇప్పటినుంచే. ప్రసాదువస్తే చెప్పెయ్యాలి. 'చదువు మానేస్తాను. మా నాన్నగారిని బ్రతిమాలో భంగపడో ఒప్పించి పెళ్లి ఏర్పాట్లు చేయిస్తానని' అనుకుంటూ కలత నిదురలో ఏవేవో పిచ్చికలలుకంటూ కోరికలు వేసిన బంధాలను అనురాగపు తీవెలుగా ఊహించుకుంటూ వాటన్నింటినీ తన అంద మైన లావణ్యమైన తనువుచుట్టూ పెన

నవ్వుతూ నిదురలో మునిగిపోయింది. [illegible]

* * *

సంధ్య కాంతులు అస్తాద్రిని ఎర్రగా పులుముకుంటున్నవి. సాయంత్రపు గాలులు చల్లగా వీచసాగినయి. ఇందిర వంటమనిషికి పని పురమాయించి బజారుకు పంపేసింది. తనకున్న అత్యంత అందమైన పాలవెన్నెల వంటి చీరను నిండు జాబిలివంటి తెల్లనైన జాకెట్‌ను ధరించి వెన్నెలరాణిగా మారి పోయింది. వేయి వెన్నెల కాంతులనన్నింటిని ముఖంలో నింపుకొని ఉద్విగ్నతతో కాంక్షా నయనాలతో ఎదురు చూడసాగింది.

ఎదురుచూసిన క్షణం వచ్చింది. ప్రసాద్ నవ్వుతూ వచ్చాడు. అంతక్రితమే ఆ ఇంటికి వచ్చినట్లు సాధారణంగానే వచ్చాడు ఈసారి కూడా.

అసాధారణ సౌందర్యంతో ఎదురయిన ఇందిరను చూసి అతని కన్నులు చెదిరినయి. ఈ జ్యోత్స్న ధవళిక ఎవరితో ఒరిగి పోతుందో అని మనస్సులోనే అనుకున్నాడు ప్రసాదు.

ఇందిరకూ తనకూ దూరం ఎక్కువయింది. అయినా ప్రసాదు ఆత్మను సంతృప్తి పరచ ప్రయత్నిస్తుంటాడు. 'యువకునికి ఒక 'లేడీ ఫ్రెండు' ఉండటం నాటివారిలో గొప్పగా ఉంటుందని, తనకున్న ఒక్కగా నొక్క ఫ్రెండు ఇందిర తన పత్ని అయితే 'లేడీ ఫ్రెండు' అంటూ ఎవరూ ఉండరని తను మరొకరిని వివాహమాడితే ఇందిరతో తన స్నేహం పూర్వ ప్రభావాల్లోనే ఉంటుందని కుటిలంగా ఆలోచించేవాడు.

'ఈ రోజు మీకు అమృతం త్రాపించే మాట చెప్తాను. అది ఎప్పుడో చెప్పాల్సింది. ఊగిసలాటవలన చెప్పలేకపోయాను. ఈనాడు చెప్తాను' అంది కుర్చీ చూపిస్తూ. తానొక దాన్లో ఆసీనురాలై.

'ఏమిటి చెప్పు వింటాను' అన్నాడు కళ్లల్లో ప్రశ్న ఉంచి.

'ముందు మీ సంగతి చెప్పండి. ఏదో మంచి వార్త చెప్తానన్నారు నిన్న' అంది.

ప్రసాదుకు తను చెప్పబోయేది ఇందిరకు ఎటువంటి సంచలనం కల్గిస్తుందో అని సందేహం పట్టుకుంది. బంధుత్వం ఒక వైపు అంతకుమించిన పూర్వస్నేహం మరో వైపు ప్రసాదును ఇందిరవద్దకు త్రోసుకు వచ్చినవి.

ఒకప్పుడు ఇందిర తనూ ప్రేమించుకున్నారు. విధివశాత్తూ ఊహాలు వక్రించినవి. ఇందిరకు తనపైన మక్కువ కలదనే తను అనుకున్నాడు. అవునో కాదో ఇందిర నోటి నుంచి తెలుసుకోలేదు. ఇందిర తండ్రి మాత్రం తిరస్కరించాడు. తన మనస్సు విరిగిపోయింది. డబ్బున్న వాళ్ళమ్మాయిని మనస్ఫూర్తిగా ఎవరైనా ప్రేమించినా వాళ్ళ పెద్దవాళ్లు తమ డబ్బును చూసి ప్రేమ చూపిస్తున్నాడని అపోహ పడతారు అని అనుకున్నాడు.

తనసలు పెండ్లే చేసుకోరాదని భావించాడు. కాని కన్నతల్లి తండ్రుల వేడికోలును కాదనలేక పోయాడు.


ఎన్నోసార్లు ఇందిర కన్పించినప్పుడు మనస్సు తీవ్రస్పందనకు గురై పాత ప్రేమను చిగురింప చేసుకోవాలని గాఢంగా అనిపించేది. అభిమానం వికటంగా అడ్డునిలిచేది. ఇందిర ఈవరకెలా ఉండేదో తనతో ఇప్పుడూ అలాగే ఉంటుందని అతనికి మనస్సుకు తెలుసు.

'ఏమిటి ఆలోచిస్తున్నారు. గతంలో రెండు పొద్దు పోతు ఇలాగే మంచి శుభవార్త చెప్తానని ఊరించి చివరకు చెప్పనే లేదు. 'అలస్యం అమృతం విషం' అని అలాగే అయింది చివరకు. మీకు పుణ్యం ఉంటుంది ఇప్పుడు కూడా ఆలస్యం చేయకండి' అంది ఇందిర మల్లెలా నవ్వుతూ.

ఆనాడు అవి శుభవార్తలే. ఈ నాడు అవుతుందోకాదో అనుకున్నాడు ప్రసాదు. 'నా పెండ్లి స్థిరపడిపోయింది. బంధువుగా స్నేహితురాలిగా శుభలేఖ నివ్వాలని వచ్చాను. చేతిలోనున్న హాండ్‌బాగ్ నుంచి కార్డుతీసి అందిస్తూ అన్నాడు ప్రసాదు.'

ఇందిర నవ్వుముఖంతో నున్నదల్లా స్తబ్దయైపోయింది. తను ఎదురు చూసిన క్షణానికి కాలం గరళం పులిమింది. 'తన మనస్సులో ఈ క్షణం వరకూ పుష్పించిన పూలమకరందం విషపు చేదుగా మారిపోయింది. కళకళలాడే ఆమె కన్నుల్లో నీటి ఊటలు స్రవించినవి. అచేతనత్వం నుంచి చైతన్య స్థితిలోకి జారి 'అభినందనలు' అంది కంఠం జీరపోగా.

ప్రసాద్ ఆమె ముఖంలోకి చూసి ఆమె



# ఎదురుచూసిన క్షణం

[illegible] పొరపాటు చేసినని శుభలేఖ పోస్టు ద్వారా పంపినట్లయితే బాగుండేదని భావించ సాగాడు. కాని పూర్వస్నేహం వెళ్ళి ఇవ్వా అని పట్టుపట్టడంవలన రావాల్సి వచ్చింది.

'ఏనాడేదో చెప్తానన్నారు చెప్పండి' అన్నాడు ఆమెను మాట్లాడించాలని. ఇందిర మంచంలో నుంచి బయటపడినట్లు' ఏముంది ప్రసాదు. చెప్పాల్సినవన్నీ విధివశాత్తూ తరుణం దాటిపోయినవే. మెడిసిన్ మంచి మార్కులతో ప్యాసవ్వాలని మానాన్న ఆశ. కనీసం ఆయనగారి కోర్కెనైనా నెరవేర్చా లని ఉంది. ఎప్పుడూ ఉత్తరాల్లో అదే వ్రాస్తుంటాడు. నాకు నమ్మకం కల్గుతుంది నేను గొప్ప డాక్టరునై దీనజనులసేవ చేయగలనని' అంది విశ్వాసంతో నిండిన స్వరంతో.

ప్రసాదుకు ఆమె మాటలు ఏవో దాస్తూ మరేవో చెప్తుందని తెలుసుకున్నాడు. కాని మళ్ళీ అడగలేక పోయాడు.

కొద్దిసేపున్న తర్వాత 'ఆదివారం పెళ్ళి. వస్తారుకదూ. మీ నాన్నగారికి కూడా శుభ లేఖ పంపిస్తున్నాను. అన్నాడు టయిము చూసుకుంటూ.'

చీకటి వికృతంగా వ్యాపించసాగింది ఇందిర మనస్సులోని బాధలాగా. 'ఇందిరా వెళ్ళొస్తాను. ఇప్పటికే చాలా చీకటి పడ సాగింది' అంటూ లేచాడు.

'మంచిది. అప్పుడప్పుడు కన్పిస్తూనైనా ఉండు ప్రసాద్' అంది బాధ నణచిపెట్టు కుంటూ.

ప్రసాదు ఇందిర ముఖంలోకి చూచి అస్పష్టంగా తిరుగాడే భావసంచలనాన్ని గమనించి 'తప్పకుండా ఇందిరా. పెళ్లిలో శ్రీమతిని పరిచయం చేస్తాను కూడా' అంటూ వెళ్ళిపోయాడు.

ఆశలను కోరికలను మనసులో నింపు కుంటూ వాటి సాఫల్యత కోసం కలలు [illegible] వెలుగవలసిన యౌవన జీవితానికి నిరాశా నిస్పృహాలే మిగిలినయి. మనస్సులో అను కున్నవి ముఖ్యంగా ఆశించినవి అందీ అందక ఆటలాడించి చివరకు దూరమవటంలోనే జీవిత చక్రం తిరుగుతుంది కాబోలు. అంతా వక్రించిన విధి అనుకుంటూ ఇందిర పుట్టెడు దుఃఖంతో, నతమతమైపోయింది.

లేతవయసులోని ప్రేమ నవ్వి వెక్కిరిం చింది. ఇకనైనా మనస్సునంతా చదువు మీద కేంద్రీకరించి ఈ అగ్నిని దిగమింగు కోవాలి.

మున్నవి చెక్కిలిపైగా కంటి నీరు జాలుగా జారిపోతుంటే టేబిల్ పై నున్న కలం తీసి ప్రసాద్‌కు ప్రక్క నూతన వధువుపేరుకు సౌభాగ్యవతి ఇందిర అని కూడా చేర్చి బలంగా హృదయానికి హత్తు కొని మనస్సంతా నిండిన బాధను ఆరించ లేక కుర్చీలో కూలబడి పోయింది ఆ గదిలో నిండిన చీకటిలో — ●

---

అల్లాటప్పయ్య

